# అమృత్ భారత్‌లో రైల్వేస్టేషన్‌ల అభివృద్ధి




ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 23 మే, 2025 | పేజీలు : 08

### ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం ఫీల్డు వెరిఫికేషన్ ప్రక్రియ

# వేగవంతంగా చేయాలి

**జిల్లా కలెక్టర్ మనుచౌదరి**



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పీల్డు వేరిఫికేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేసి అర్హులైన లబ్దిదారులకు మాత్రమే ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలపై జిల్లా మండల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలసి సమీక్షించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు చేసుకున్న వారి మార్గదర్శ కాల ప్రకారం అప్లికేషన్ వేరిఫికేషన్ చేసి ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. పైలెట్ గ్రామాల్లో నిర్మాణం, రూఫ్ లెవెల్ ఫోటోలను ఇంజనీర్, ఎఈ పంచాయతీ కార్యదర్శి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తే ప్రభుత్వం వారి ఖాతాల డబ్బులు జమచేస్తుందన్నారు. సిఎం యాప్‌లో కూడ నిర్మాణ దశలో అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రతి మండలంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం పూర్తి చేసి ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించాలన్నారు. ఇంది రమ్మ ఇల్లు 400 నుండి 600 ఎస్ఎఫ్‌టిలో నిర్మించిన వాటికి మాత్రమే అర్హత కలిగినవని, ఎక్కువ ఉంటే అన ర్హులని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లుమరుగుదొడ్ల కోసం ఎస్బిఎం ఆప్‌లో వారి జాబ్‌కార్డు వివరాలు ఆప్‌లోడ్ చేస్తే మంజూరు ఇస్తారన్నారు. ఇదివరకు ఈ స్కీంలో మరుగుదొడ్లు తీసుకుంటే అనర్హులన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేరు వచ్చి నిర్మాణం చేపట్టని వారితో మాట్లాడి అవసరం లేకుండే లిస్టు నుండి పేరు తొలగించి వేరే లబ్ధి దారునికి ఇవ్వాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకంలో వెరిఫై ప్రక్రియలో బ్యాంకు అధికారులు వే గం పెంచాలని కలెక్టర్ తెలిపారు.ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం మండల స్థాయి కమిటి సంప్రదించి జి ల్లాకు ఇచ్చిన టార్గెట్ను దృష్టిలో పెట్టుకొని ఆయా యూనిట్లకు అసలైనలబ్దిదారులకు తరువాయి 2లో



# సరస్వతి పుష్కరాల సేవలు భేష్

### మరో నాలుగు రోజులు అన్ని విభాగాలు సమర్ధవంతంగా పనిచేయాలి
### రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతిని-ధి/కాలేశ్వరం :**8 రోజుల పాటు వైభవంగా కొన సాగిన సరస్వతి పుష్కరాలు రానున్న నాలుగు రో జుల పాటు మరింత విజయవంతంగా నిర్వహిం చేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ పేర్కొ న్నారు. గురువారం ఈఓ కార్యాలయంలో జిల్లా క లెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, దేవస్థానం ఈఓ మహేష్ లతో సమీక్ష నిర్వహించారు. సరస్వతి పుష్కరాల నిర్వహణ ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ప్రిన్సి పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ గురువారం ఈఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, గత 7 రో జుల కాలంలో జరిగిన పుష్కరాల నిర్వహణ పట్ల అభినం దించారు. వచ్చే నాలుగు రోజులు భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశముండటంతో ముందస్తుగా అన్ని విభాగా లతో సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భద్రత, వైద్యం, రవాణా, తాగునీటి, పారిశు ధ్యం, వర్షాలు వల్ల విద్యుత్ సమస్యలు, జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, పుష్కరాల నిర్వ హణకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితులపై సమగ్రంగా వివరించారు. అవసరమైన చోట అదనపు అధికారులు, సిబ్బంది, మెడికల్ టీమ్స్ మోహరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ పుష్క రాల్లో పాల్గొన్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా ఉండేందుకు అన్ని విభాగాలు సమర్ధవంతంగా పని చేయాలని ఆమె అన్నారు.

# పంట మార్పిడి, పర్యావరణంపై ప్రత్యేక దృష్టి

వరంగల్ వ్యవసాయ
పరిశోధన శాస్త్రవేత్తలు
డాక్టర్ ఓబు కుమార్




### జయశంకర్ భూపాలపల్లిలో...

బొగ్గు టిప్పర్ ఢీకొని మహిళ మృతి

కారు, ఆటో ఢీ ఇద్దరి దుర్మరణం




### బచ్చన్నపేటలో...

విద్యుత్‌షాక్‌తో ఒకరి మృతి



# కెజిబివిలలో కిచెన్ గార్డెన్‌ల నిర్మాణం

# అభినందనీయం

**జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్**



# భక్తులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలి

జిల్లా ఎస్‌పి కిరణ్ ఖరే



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. గురువారం ఇందుకు సంబంధించి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్పీ సూచించారు. రాత్రి సమయంలో రహదారులపై వాహనాలు నిలిపి ఉంచడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని అన్నారు. వాహనదారులు అతివేగంగా ప్రయాణించరాదని, ఓవర్టేక్ చేయవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఎస్పీ కోరారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పుష్కరాలకు వచ్చే వాహనదారుల కోసం ఇప్పటికే వన్ వే విధానం అమలుచేస్తున్నామని, భక్తులు వన్ వే కు సహకరించాలని ఎస్పీ కోరారు. పుష్కరాలకు వచ్చే భక్తులు సురక్షితంగా తమ ఇంటికి చేరుకోవాలనేదే పోలీసు శాఖ అభిమతమని ఎస్పీ వెల్లడించారు.

## పంట మార్పిడి, పర్యావరణంపై ప్రత్యేక దృష్టి



**ప్రజాపక్షం/ కమలాపూర్:** ప్రతి సంవత్సరం వ్యవసాయ భూములలో పంట మార్పిడి చేస్తూ గట్ల వెంబడి మొక్కలు నాటడం వల్ల పంటల దిగుబడితో పాటు పర్యావరణాన్ని కాపాడిన వారు అవుతారని వరంగల్ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు డాక్టర్ దిలీప్ కుమార్, విశ్వతేజ రైతులకు పిలుపునిచ్చారు. కమలాపూర్ మండలంలోని శనిగరం గ్రామంలో రైతు వేదిక నందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.... తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించాలని, అవసరం మేరకు పలుగు మందులన వాడి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలతో, పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు కొన్నప్పుడు తప్పనిసరిగా రైతులు రశీదుని తీసుకొని భద్రపరుచుకోవాలని, సాగునీటిని అవసరం మేరకు వినియోగించుకోవాలని, మహా పొలంలో మార్పిడి చేపట్టాలని, పొలం గట్టు వెంబడి మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. వరిలో సాగు చేస్తున్న స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక రకాల గురించి రైతులకు వివరించారు. అదే విధంగా వరిలో చేపట్టవలసిన సస్యరక్షణ పద్ధతులను వివరించారు. మండల వ్యవసాయ అధికారియం. రాజ్ కుమార్, వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఎ. ప్రతాప్, జయప్రకాష్, ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

## కెజిబివిలలో కిచెన్ గార్డెన్‌ల నిర్మాణం అభినందనీయం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఆర్గానిక్ ఉత్పత్తుల పట్ల అవగాహన కల్పించడంతో పాటు క్షేత్ర స్థాయిలో పండించిన పంట దిగుబడిని ఆహారంగా తీసుకునే అనుభూతిని విద్యార్థులకు కల్పించి రాబోయే తరానికి ఆరోగ్యకరమైన తరంగా అభివృద్ధి చేసే సదుద్దేశ్యంతో నిర్మాణ్ సంస్థ కేజీబీవీలలో కిచెన్ గార్డెన్స్ నిర్మాణం కోసం ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జనగామ జిల్లాలోని కొడకండ్ల, దేవరుప్పుల, జనగామ, లింగాలఘనపురం కేజీబీవీలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడం కోసం నిర్మాణ్ సంస్థ ముందుకు వచ్చిన గురువారం కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ్ సంస్థకు జిల్లా అధికారుల నుండి పూర్తి సహకారం అందుతుందన్నారు. మరిన్ని కిచెన్ గార్డెన్స్‌తో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రాజెక్టులతో ముందుకు రావాలని సూచించారు. జనగామ వంటి కొత్త జిల్లాలకు స్వచ్ఛంద సంస్థల సేవలు ఎంతగానో అవసరమని, సంస్థలోని పర్యావరణ పరిరక్షణ శాఖతో పాటు ఇతర ఉత్పత్తి రంగాల, ఉపాధి అవకాశాలు మెరుగుకు తొడ్పడే శాఖల సేవలు విస్తరించాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు గ్రాస్ రూట్ లెవెల్ సహకారాన్ని కేజీబీవీ ప్రధానోపాధ్యాయుల ద్వారా అందెలా చూడాలని జిసిడిఓను ఆదేశించారు. ఇలాంటి పనులు ఏర్పాట్లను పరిశీలించాల్సిందిగా డిఈఓను ఆదేవించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ మన్సూర్, జిసిడిఓ గౌసియాబేగం, సంస్థ ప్రతినిధులు అరుణ్‌కుమార్,ఎన్విరాన్మెంట్ కోఆర్డినేటర్ నిఖిల్ పటేల్ పాల్గొన్నారు.

## ప్రాజెక్టు పేరుతో ఆదివాసీలకు అన్యాయం

అడిషనల్ కలెక్టర్‌కు జిఎస్‌పిరాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి వినతి



**ప్రజాపక్షం/వెంకటాపూర్:** గురువారం వెంకటాపురం మండలం బిసి మరి గూడెం గ్రామపంచాయతీ లో గ్రామ సభకు హాజరైన ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వాడు గూడెం జి సర్వే నెంబరు 44 /pలో కమ్మరి గూడెం ఆదివాసులకు అసైన్మెంట్ ద్వారా ఆదివాసులకు 33 మందికి అసైన్మెంట్ ద్వారా పట్టాలు మంజూరు చేశారని ఆ పట్టా ల్యాండ్ లో పోలెం ప్రాజెక్టు కాలువతో ఆదివాసీలు నష్టపోతున్నారని, అడిషనల్ కలెక్టర్ కి జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూ నెం.సాయి. వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి. పూనెం .సాయి. మాట్లాడుతూ వాడ గూడెం జి సర్వే నెంబరు 44/pలో కమ్మరిగూడెం ఆదివాసీలకు అసైన్మెంట్ ద్వారా 33 మందికి 19 86లో అసైన్మెంట్ చేశారనిఅన్నారు. అసైన్మెంట్ ద్వారా వచ్చిన భూమిని కమ్మరిగూడెం ఆదివాసీలు సాగు చేసుకుని జీవన ఉపాధి కొనసాగుతున్నారని అన్నారు. ఆదివాసుల పట్టా భూముల నుండి ప్రాజెక్టు ల పేరుతో ఆదివాసీల పొట్ట కొట్టొద్దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఆదివాసీలు భూములను కూడా ఈ ప్రాజెక్టుల పేరుతో లాక్కున్నారని ఆయన అన్నారు. ప్రాజెక్టుల పేరుతోనే ఆదివాసీలు అభివృద్ధి అయ్యారా లేక గిరిజనేతరులు అయ్యారా మాకు సమాధానం జిల్లా అధికారులు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. ఏజెన్సీ ఏరియా 5వ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసి భూములు తీసుకోవాలంటే ఏజెన్సీ ఏరియాలో పెస గ్రామసభలు నిర్వహించాలనిఅన్నారు. ఆ పిసా గ్రామ సభలను అధికారులు గౌరవించాలని ఆ పెసా చట్టం పార్లమెంటు చట్టాన్ని జిల్లా అధికారులు మండల అధికారులు ఎందుకు గౌరవించడం లేదని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో పూనెం గోవర్ధన్, వంశీ, నవీన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల నిర్వహణలో సర్కారు విఫలం

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరం క్షేత్రంలో కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాల నిర్వహణలో సర్కారు పూర్తిగా విఫలమైందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాల సందర్భంగా గురువారం త్రివేణి సంగమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ శైలజ దంపతులు పుష్కరస్నానం ఆచరించారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకు ముందు పుష్కరాల విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సరస్వతీ పుష్కరాల నిర్వహణపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు అంటున్నారని కానీ సామాన్యులతో పాటు సాధువులు సైతం మాట్లాడుతున్న పుష్కరాల నిర్వహణ తీరు పట్ల అ ర్థం అవుతుందన్నారు.పుష్కరాల నిర్వహణలో వసతులు కరువయ్యాయని,కాళేశ్వర క్షేత్రానికి చెడ్డ పేరు వస్తుందని తాము ముందే చెప్పామని ఆయన గుర్తు చేశారు. పుష్కరాల సందర్భంగా విధి నిర్వహణలో ఉండే సిబ్బందికి కనీస వసతులు కల్పించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. విధుల్లో ఉన్న 70 మంది పంచాయతీ కార్యదర్శుల వసతికి ఒకే ఒక్క పాఠశాలకేటాయించారని,అందులో కేవలం ఒక్కటే బాత్ రూం ఉందని ఆయన అన్నారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన సరస్వతీ పుష్కరాలను మంథని ఎమ్మెల్యే, ఆయన సతీమణి దేవాదాయ ముఖ్య కార్యదర్శి నిర్వీర్యం చేశారని ఆయన ఆరోపించారు. అత్యంత ప్రతిష్టాత్మంగా సరస్వతీ పుష్కరాలను నిర్వహించి ఈ ప్రాంత పేరును నిలబెట్టాల్సిన వారే పుష్కరాలను నిర్వీర్యం చేసి ప్రతిష్టను తగ్గించారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని పుట్ట మధుకర్ పేర్కొన్నారు.

## బొగ్గు టిప్పర్ ఢీకొని మహిళ మృతి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్లో గురువారం రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందిందినట్లు భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపారు. మహా ముత్తారం మండలం మీనాజీపేటకు చెందిన జిల్లెల రాజమ్మ (63) తను పుష్కరాల కు వెళ్లడానికి భూపాలపల్లికి వచ్చి భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద రోడ్డు దాటుచుండగా అదే సమయంలో కాటరం నుండి పరకాల వైపు వెళ్తున్న బొగ్గు టిప్పర్ నెంబర్ టిజి 28 టి 3334 కి చెందిన టిప్పర్ ను డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంగా నడుపడంతో రోడ్డు దాటుతున్న రాజమ్మను ఢీకొట్టగా తను అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు కి కొడుకు వరుస అగు జిల్లాల రామచంద్రం లచ్చయ్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగినది అని భూపాలపల్లి పట్టణ సిఐ నరేష్ కుమార్ తెలిపారు.

## కారు, ఆటో ఢీ ఇద్దరి దుర్మరణం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సరస్వతి పుష్కరాలకు వెళ్లి వస్తున్న కారు, పుష్కరాలు వెళ్తున్న ఆటో గురువారం జా తీయపై భూపాలపల్లి మండలం కమలాపూర్ క్రాస్‌కు రెండు కిలోమీటర్ల సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదం లో ఇ ద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వారి ప రిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. వివరాలోకి వెళితే హైదరాబాద్ చెందిన ఓ కుటుంబం పుష్కర స్నానం ముగించుకొని కాళేశ్వరం నుండి వాగనార్ కారులో భూపాలపల్లి వైపు వస్తున్న క్రమంలో జయశంకర్ జిల్లా చిట్యాల మండలం నైన్‌పాక శివారు కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన మరో కుటుంబం 8 మంది ఆటోలో పుష్కర స్నా నానికి కాళేశ్వరానికి వైపు వెల్తుండగా కారుఆటో ఎదురెదురుగా ఢీ కొన్నాయి. కాగా ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తుల కాళ్ళకు, చేతులకు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే కారులో ప్రయానిస్తున్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్సు లో భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రి కి తరలించగా కుమ్మరపల్లికి చెందిన విష్ణు, రజిత మార్గమధ్యలోనే మృతి చెందాగా మరో ఇద్దరు నరసింహ, ఫిర్దూత్ ల పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. మిగతా క్షతగాత్రులకు భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లోనే చికిత్స అందిస్తున్నారు.

## విద్యుత్‌షాక్‌తో ఒకరి మృతి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** విద్యుత్ ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన జమాల్ ఇంట్లో శుభకార్యానికి వచ్చిన బంధువైన హైదరాబాద్ ముషీరాబాద్‌కు చెందిన అలీయాబేగం మూడో కుమారుడు ఎండీ అసాద్ (15) జమాల్ ఇంటిపై వాటర్ ట్యాంక్‌లో నీరు ఉన్నాయా చూడడానికి వెళ్లి అసాద్ 11కేవీ కరెంట్ వైర్లకు ప్రమాదవశాత్తు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటన స్థలానికి ఎస్ఐ హమీద్ చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత కరెంటు అధికారులు స్పందించి విద్యుత్ లైన్ తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం ఫీల్డ్ వేరిఫికేషన్ ప్రక్రియ వేగవంతంగా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మాత్రమే అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులు ఎంచుకున్న యూనిట్‌కు అర్హుడా, క్రిత వివరాలు బ్యాంక్ లావాదేవీలు అన్ని వేరిఫై చేయాలని సూచించారు. మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలన్నారు. కొత్త పనులు గుర్తించి వాటర్ హార్వెస్టింగ్,డ్రైనేజ్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కోసం స్థలాన్వేషణ చేయాలని తెలిపారు. ఈసమావేశంలో జడ్పి సిఈఓ రమేష్, బిసి వేల్ఫేర్ అధికారి నాగరాజమ్మ, డిఆర్‌డిఓ జైదేవ్, పిడి హౌజింగ్ దామోదర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు ధాన్యాన్ని వేగంగా తరలించండి

## జిల్లా అడిషనల్ కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా తరలించాలని అడిషనల్ కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి ఆదేశించారు. గురువారం జిల్లాలోని కల్వల, తాళ్ళపూసపల్లి కేంద్రాను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్వల గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని, రైతులు అప్పమత్తంగా ఉన్నారని ఈ కేంద్రంలో కేవలం 500 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే ఉన్నాయని, నేడు, రేపటిలోగా పూర్తిగా ఆ ధాన్యం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్తితుల దృష్ట్యా అధికారులు, రైతులు అప్రమత్తంగా ఉంటే ఎలాంటి నష్టం జరగకుండా ఉంటుందని సూచించారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధకారులను నియమించి రవాణా సంబంధిత విషయాలపై ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సంబంధిత సిబ్బంది హమాలీలు, రవాణ తదితర సదుపాయాలపై కలెక్టర్ నిరంతరం టెలికాన్ఫరెన్స్‌లు, సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారని, జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. అప్పటికప్పుడే సంబంధిత లారీ కాంట్రాక్టర్స్, రైస్ మిల్లర్స్‌తో ఫోన్‌లో మాట్లాడి తగిన సూచనలు జారీ చేసి మహాలీలతో మాట్లాడి సమస్యల పరిష్కరించారు. రానున్న రెండు,మూడు రోజుల్లో వర్షాలు పడే సూచనలున్నందున రైతులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించాలని ఆయన ఆదేశించారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది నాలుగు రెట్లు



అధికంగా ధాన్యం దిగుబడి అయిందని ముందస్తు ప్రణాళికలతో జిల్లాలో ఇప్పటికే 90శాతం ధాన్యం కొనుగోళ్ళు పూర్తి చేసినట్లు వారం లోగా మిగతా లక్ష్యాలను పూర్తి చేయడం కోసం జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో నిమగ్నమై ఉన్నారని అడిషనల్ కలెక్టర్ వీరబ్రహ్మాచారి తెలిపారు. ఆయనతోపాటు కేసముద్రం మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి, సహకారం శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ పిడి మధుసూధనరాజు,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్‌కుమార్, సివిల్ సప్లైయి డిఎం కృష్ణవేణి, స్థానిక తహసీల్దారు, రైతులతో మాట్లాడారు.

## హనుమాన్ జయంతి వేడుకలలో మాజీ ఎంఎల్‌ఏ



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఖానాపురం మండల కేంద్రంలోని హనుమాన్ విగ్రహం వద్ద నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమంతుడి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపిపి, మండల క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు రైతులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో హనుమాన్ జయంతి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** జిల్లాలో భక్తి శ్రద్దలతో హనుమాన్ జయంతి జరిగింది. పట్టణంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో అత్యధిక మంది భక్తులు భక్తి శ్రద్దలతో పూజలు చేవారు. హనుమంతుడికి పూలు, పండ్లలో పాటు తమలపాకులపై జై శ్రీరామ్ జైజై శ్రీ సీతారామరాజు అని రాసిన మాలను స్వాముల వారికి వేశారు. నామస్వరణలతో అంజనేయస్వామి దేవాలయాలకు మారుమోగాయి. హనుమాన్ పూజల అనంతరం స్వామిమారికి తీర్ధప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గంగు సంబమూర్తి, ధర్మపురి శ్రీనివాస్, కాచం నర్సింగరావు, ఆరుట్ల దశమంత్‌రెడ్డి, సుంచు శ్రీకాంత్, శ్రీ ఆదిత్య, విగ్నేష్ పటేల్, చారి, అనురాధ, శ్రీవల్లి పాల్గొన్నారు.

## భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని మున్సిపాలిటి కార్యాలయంలో ఆవరణలో దళిత వైతాళికుడుగా ప్రసిద్దిచెందిన భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి నర్సంపేట మున్సిపాలిటి కమీషనర్ భాస్కర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1906 1933 సంవత్సరంలో హైదరాబాద్ సంస్థానంలో 26మంది దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి పునాదులు వేశారని కొనియాడారు. జగన్మిత్ర మండలి, మన్య సంఘం, సంఘసంస్కార నాటక మండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరాబాద్ ప్రాంతంలో సంఘ సంస్కరణలకై కృషి చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ టి. సంపత్ కుమార్, ఏఈ రాజేష్, జేఏఈ రజని, సానిటరి ఇన్స్‌ఫెక్టర్ నాగరాజు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## వరంగల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సహకరిస్తాం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ నగరంలో నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటుకోసం ఏర్పడ్డ అడ్ హక్ కమిటీ సభ్యులు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారితో సమావేశమయ్యారు. వరంగల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయటానికి పూనుకున్నామని, మాకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నుండి సహాయ, సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వారు విన్నవించారు. అన్ని విషయాలను సావధానంగా చర్చించారు. నూతన క్లబ్ కు ఏ రకమైన సహాకారం అందించాలో తెలియజేయాలని అడ్ హక్ కమిటీ బాధ్యులను కోరగా, అందరు బాధ్యులతో చర్చించి మళ్లీ తెలియపరుస్తామని అన్నారు. వరంగల్ అడ్ హక్ బాధ్యులు తమ అభిప్రాయాలను తెలియజేసిన తర్వాత తాము యూనియన్ల నేతలు, తమ కమిటీతో చర్చించిన అనంతరం తుదినిర్ణయాన్ని ప్రకటిస్తామని అధ్యక్షుడు వేముల నాగరాజు వారికి తెలియజేశారు.ఈ సమావేశంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, అడ్ హక్ కమిటీ ప్రతినిధులు సంగోజు రవి, కోరుకొప్పుల నరెందర్, మట్ట దుర్గాప్రసాద్, జన్ను స్వామి, జక్కుల విజయ్ కుమార్, వలిశెట్టి సుధాకర్, బాలవారి విజయ్ రాజ్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయ్యిందని నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం ఖానాపురం మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లాల వద్ద రైతులు పడుతున్న కష్టాన్ని చూస్తుంటే కళ్లకు నీళ్లు వస్తున్నాయన్నారు. భారీ వర్షంతో కల్లాలు పూర్తిగా జలమయమై 24గంటలు గడుస్తున్న ఇటువైపు అధికారులు గానీ గెలిచిన ఎంఎల్ఏ గాని రైతులను పరామర్శించకపోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక అటు పాలనపై ఇటు రైతుల ధాన్యం కొనుగోలుపై చిత్త



శుద్ది లేదన్నారు. కొనుగోలు కేంద్రాలు కాంగ్రెస్ నాయకులకు కమిషన్ల అడ్డాగా మార్చి రైతులను నిండా ముంచుతున్నారన్నారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య, మాజీ ఎంపిటిసి పూలు నాయక్, మర్రి రామస్వామి, బొప్పడి పూర్ణచందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ఆస్పత్రులపై కఠిన చర్యలు



**ప్రజాపక్షం/నెక్కొండ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు గురువారం నెక్కొండ పట్టణంలో ప్రైవేట్ హాస్పిటల్స్ ఉపేంద్ర హాస్పిటల్, రోహిణి ఆసుపత్రి, ఫస్ట్ ఎయిడ్ సెంటర్ రుద్ర, లావణ్యలలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. అలాగే ప్రైవేట్ క్లినిక్కులు, పాలీ క్లినిక్కులు, ఆసుపత్రులు నడిపే వారు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలని ఆదేశించారు.

### సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు

జిల్లాలోని అన్ని క్లినిక్కులు, పాలీ క్లినిక్కులు, ల్యాబ్ లు, హాస్పిటల్స్, వెల్నెస్ సెంటర్లు, ఫీజియోథెరఫీ సెంటర్లు, కంటి క్లినిక్కులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, అలాగే జిల్లాలోని ఆయుర్వేద, యునాని, హోమియో, సిద్ధ, యోగ, నేచురోపతి వంటి అన్ని హాస్పిటల్స్, క్లినిక్కులు కూడా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేని యెడల పెనాలిటీ, తో పాటు క్లినిక్లనుసీజ్ చేయటము జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అటువంటి క్లినిక్కులు, ఆసుపత్రులపై చట్టప్రకారం చర్యలు కూడా తీసుకోబడునని, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ప్రతి క్లినిక్, డయాగ్నొస్టిక్ సెంటర్, హాస్పిటల్ లతో పాటు ఆయుష్ సెంటర్లను, కూడా తనిఖీ చేసి నిబంధనల ప్రకారం లేని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడునని ఆయన అన్నారు. ఆర్ఎంపి, పిఎంపి, వైద్యులు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకుడదని వారు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలనీ ఇంజెక్షన్లు, సెలైన్ లు పెట్టరాదని అల్లోపతీ వైద్యం చేయరాదని, వారి దగ్గర మందులు నిల్వ ఉంచుకోరాదని ఆదేశించారు. విదేశాలలో వైద్య విద్య అభ్యసించిన డాక్టర్లు సైతం తప్పనిసరిగా ఎఫ్ఎంసి ఈ టెస్టులో ఉత్తీర్ణులై, తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని తర్వాతనే ప్రాక్టీస్ కానీ హాస్పిటల్ లో పని చేయటం కానీ చేసుకోవాలని తెలిపారు.

## పచ్చిరొట్ట సాగుతో అధిక దిగుబడులు

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** పచ్చిరొట్ట సాగు చేయడంతో ద్వారా పంటలలో అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయ మార్కెట్ నర్సంపేట వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు అన్నారు. గురువారం ఆయన చేతుల మీదుగా ఖానాపూర్ మండల రైతులకు సబ్సిడీ జీలుగ విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ఖానాపూర్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసారాన్ని కాపాడుకోవడానికి నత్రజని ఎరువును భూమికి, పంటకు అందించుటకు అచ్చంగా రసాయనిక యూరియా బస్తాలపైననే రైతు ఆధారపడకుండా పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ విత్తనాన్ని తొలకరిలో భూమిలో చల్లుకొని నెల రోజులకు భూమిలో కలియదున్నుకుంటే బాగా కుళ్ళిపోయి ఆరోగ్యవంతమైన సేంద్రియ పద్దతిలో నత్రజని భూమిలోకి విడుదలై భూసారం పరిరక్షించబడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నుండి 50 శాతం సబ్సిడిపై జీలుగ విత్తనాలు స్థానిక ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఒక కిలో విత్తనానికి రూ.142 ఉండగా 50 శాతం రాయితీపై రూ.71.25 పోను రైతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. 30 కెజిల బస్తా ధర రూ.2137గా ఉన్నట్లు తెలిపారు. రైతులు తమ పట్టా పాస్ పుస్తకం జిరాక్స్‌తో స్థానిక వ్యవసాయాధికారిని కలువాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సిఎంఆర్ లక్ష్యాలను త్వరిగతిన పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** 2024/25 ఖరీఫ్ సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ వానాకాలం సీఎంఆర్ లక్ష్యాలపై రైస్ మిల్లర్లతో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో 2024/25 వానాకాలం సీఎంఆర్ లక్ష్యం 75.40శాతం ఉందన్నారు. అలాగే ఈ సీజన్‌లో 136867.080 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతైందని, ఇందులో కస్టమ్ మిల్లింగ్ రైస్ 91700.944 మెట్రిక్ టన్నులు కాగా 69248.894 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని మిల్లర్లను ఆదేశించారు. జల్లాలో బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన రోజువారి లక్ష్యాలను పూర్తి చేయానలి సూచించారు. ఈ సీఎంఆర్ లక్ష్యాలపై ఎవరైనా మిల్లర్లు అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం బస్తాల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డీఎం సివిస్ హతీరాం, డిసిఎస్‌ఓ సరస్వతి, డీఏఓ రామారావునాయక్, ఏసిఎస్‌ఓ ఇర్ఫార్ అహ్మద్ ఖాన్, డీటిసిఎస్ శ్రీనివాస్, దేవా, మిల్లు అధ్యక్షులు బెల్డి వెంకన్న, బబ్బూరి జయహరి, శ్రీదర్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు పురుగుమందులను అరికట్టాలి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** నకిలీ విత్తనాలను, పురుగుమందులను అరికట్టాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జిల్లా కేంద్రంలో ములుగు మండల వ్యవసాయాధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతం కనుక జిల్లాలోని సుమారు లక్ష 80వేల ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగవుతున్నాయన్నారు. ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం, వాజేడు, కన్నాయిగూడెం, తదితర మండలాలలో నకిలీ మొక్క జొన్న విత్తనాల వలన ఇద్దరు రైతులు మరణించారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతాంగాన్ని ఆదుకొని నకిలీ విత్తనాలను, పురుగుమందులను అరికట్టి నష్టాల నుండి జిల్లా రైతాంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిచో రైతాంగాన్ని సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బోడ రమేష్, ఇటుకాల రామయ్య, జైలుపోతుల పైడి, సిపిఐ సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఔదార్యం

**ప్రజాపక్షం/దామెర :** దామెర మండలం లాదెళ్ల గ్రామం శివారులో ప్రమాదవశాత్తు బోల్తా పడిన ఆటోలోని బాధితులను హాస్పిటల్ కు తరలించి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తన ఔదార్యం చాటుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అటుగా వెళ్తూ గమనించి హుటాహుటిన తన కారు ఆపించి క్షతగాత్రులకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సాయం చేశారు. వారి వివరాలను తెలుసుకుని స్వయంగా తన కారులోనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. చల్లా ధర్మారెడ్డి చేసిన పనికి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీఉమామహేశ్వర దేవాలయంలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. జై హనుమాన్ జై శ్రీరామ అను నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు భక్తులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయ్యగారు సాంబమూర్తి, భక్తులు ధర్మపురి శ్రీనివాస్, కాచం నర్సింగరావు, చుంచు శ్రీకాంత్, ఆదిత్య విగ్నేష్ పటేల్, చారి, రామిని అనురాధ, శ్రీవల్లి, భక్తులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే నాగరాజు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ పరిధిలోని భీమారంలోని తటాక్ ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకుడు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే నాగరాజుకు స్వాగతం పలికారు. అనంతరం హనుమాన్ జయంతి భక్తులకు కాంగ్రెస్ నాయకుడు శివరాం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ఖిలావరంగల్ :** హనుమాన్ జయంతి వేడుకలు పురస్కరించుకుని ఈరోజు 27 డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, ఆలయ చైర్మన్ మారిపెల్లి సంజీవ రావు, ఈవో భాస్కర్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ అభయాంజనేయ స్వామి గుడి గోవిందరాజ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ హాజరై ప్రత్యేక పూజలు జరిపించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బసవరాజ్ కుమార్,మాజీ కార్పొరేటర్ జరతి రమేష్, మీసాల ప్రకాష్, బాష్పాక సదానందం, జరాతి శ్రీనివాస్, శరత్, చెమ్మలసాగర్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలి

**ప్రజాపక్షం/గూడూరు :** వచ్చే సీజన్ కు డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుల మందులు అమ్మాలని వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనువాస్ మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ అన్నారు.గురువారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విత్తన డీలర్లకు పలు సూచనలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనువాస్ అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ అనుమతి పత్రాలు అన్నీ కూడా అందరికి కనిపించే విధంగా గోడకు తగిలించాలని లేదా నల్లబోర్డు పై తప్పనిసరిగా వ్రాయాలని అని వారు తెలిపారు. యూరియా ఇతర ఎరువులు వివరాలు ధరలు స్పష్టంగా వ్రాయాలని అన్నారు.అదేవిధంగా నిల్వ ఉన్న ఎరువులు విత్తనాలు పురుగుల మందుల ఉన్న స్టాక్ రిజిస్టర్ మెంటల్ చేయాలి ప్రతిరోజు ధరల వివరాలు వ్రాయాలని ప్రతి రైతుకు వ్రాయాలని ప్రతి రైతుకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. పిఓ ఓస్ లోనే రసాయనిక ఎరువులు ఎకరాలు జరపాలని రసాయనిక ఎరువులుకు రైతులు కాకుండా వేరే వ్యక్తి వచ్చిన అప్పుడు రైతు వచ్చిన వ్యక్తి ఆధర్యంకి నమోదు చేసి ఎరువులు రిపేర్ జరపాలని అన్నారు. నిలువలు సరిపోవాలి పీసీ లేదా ఓ ఫామ్స్ ఉన్న కంపెనీ మందులు మాత్రమే విక్రమాలు జరపాలని ప్రతి నెల 1వ తేదిన మీ విక్రయాలను రాతపూర్వకంగా వ్యవసాయ అధికారి కార్యలయంలో ఇవ్వాలని కోరారు.బిల్లులో రైతు సంతకాలు తీసుకోవాలని పీసీ లేదా ఓ ఫామ్స్ ఉన్నాయెడల వెంటనే చలాన్ చెల్లించి నమోదు చేసుకోవాలని అన్నారు. మార్పులు చేర్పులు నమోదు చేసేటప్పుడు తప్పనిసరిగా మండల వ్యవసాయ అధికారిచే సంబంధిత పత్రాలను ధృవీకరించాలని ఆ తర్వాతనే అంతర్జాలంలో నమోదు చేయాలని కోరారు. ఏదైనా దరఖాస్తు చేసేటప్పుడు మీ లెటర్ ప్యాడ్ పైన రాసి ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా ఎమ్మార్పీ ధరలకు మాత్రమే ఎరువులు విక్రయించాలని ఒకవేళ ఈపైన వాటిని ఉల్లంఘించినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎఈఓలు పాల్గొన్నారు.

## దళిత ఉద్యమ తారకు సిపిఐ శ్రేణులనివాళి

**ప్రజాపక్షం/నెక్కొండ :** తెలంగాణ వైతాళికుడిగా అన గారిన వర్గాల ఆత్మగౌరవ దీపిక గా పేరుగాంచిన మహోన్నతమైన భాగ్యరెడ్డి వర్మ యావత్ భారతదేశం గర్వించదగ్గ సంఘసంస్కర్త ఆయన జయంతి ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో సిపిఐ ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కలిగే చెన్నకేశవులు ఆధ్వర్యంలో సిపిఐ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ కన్నా ముందే పీడిత ప్రజల కోసం గళమెత్తిన సామాజిక ఉద్యమకారుడు 100 సంవత్సరాల క్రితమే దళిత బిడ్డల కోసం భాగ్యనగరం లో 26 పాఠశాలలు నడిపిన అక్షర సూర్యుడు. మహమ్మారి కబలించినప్పుడు నగరంలో గొప్ప సేవ అందించిన ఆదర్శ సేవకుడు భాగ్యరెడ్డి అని ఆనాడే బాల్యవివాహాలు, జోగిని, వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, పాలు దురాచారాలపై పోరాడిన పాత్రికేయుడు దేశమంతా తిరిగి బహు భాషల్లో భావజాల వ్యాప్తి చెందిన గొప్ప వ్యక్తి భాగ్యరెడ్డి వర్మఅని ఆయన చూపిన బాటలో నేటికీ చాలామంది నడుస్తూనే ఉన్నారని గురుకుల విద్యా విత్తనంతో బడుగు బలహీన వర్గాల బిడ్డల బతుకులు వెలుగు నింపింది దళిత ఉద్యమ వేగుచుక్క జయంతి ని పురస్కరించుకొని ఆయనకు యావత్ తెలంగాణ బిడ్డలు నివాళులర్పిస్తారని ఆయన అన్నారు.



## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ మహాసభలు విజయవంతం చేయండి

### జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న

**ప్రజాపక్షం/గూడూరు :** వచ్చే నెల జూన్ 8 న జరిగే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు మానుకోట జిల్లా మూడవ మహాసభలు విజయవంతం చేయాలని బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న పిలుపునిచ్చారు.గురువారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం రాజన్‌పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం గూడూరు ప్రథమ మండల మహాసభ చెరుకు రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ తొర్రూరు డివిజన్ కేంద్రం లయన్స్‌క్లబ్ లో వచ్చే నెల జూన్ 8 న జరిగే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా మూడవ మహాసభలు లో జాతీయ గ్రామీణ ఉపాధి హామి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక నిర్ణయాలు తీసుకోబోతున్నామని అన్నారు, నిరంతరం ఉపాధిహామి కార్మికుల కోసం రైతాంగం కోసం పేద ప్రజల కోసం పోరాటాలు చేసే వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఆదరించాలని ఈసందర్భంగా కోరారు.ఈ సభలకు జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామి గ్రామీణ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్ని జయప్రదం చేయాలని కోరారు,ఈకార్యక్రమంలో ధర్మారపు సంపత్ కూమార్ మండల ప్రధాన కార్యదర్శిగా చెరుకు రవీందర్ ఆఫీస్ బేరర్లుగా ముయ్యబోయిన సాంబయ్య జలగ మహేష్ గద్దెల ఏలియా గద్దెల బాబు చెరుకు లక్ష్మయ్య చింతకుంట్ల చెన్నమ్మ పాల్గొన్నారు.

## పాఠశాలను పరిశీలించి అడిషనల్ కలెక్టర్



అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్

**ప్రజాపక్షం/లింగాలఘణపురం :** మండలంలోని పటేల్ గూడెం గ్రామంలోని గల, ప్రాథమిక పాఠశాల, శిథిల వ్యవస్థలో, భవనాన్ని వచ్చిన ఫిర్యాదు మేరకు, జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్, పరిశీలించారు. ఇందులో భాగంగా, నవాబుపేటలోని విద్యార్థుల దుస్తులను పరిశీలించారు. మండల కేంద్రం లోని, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, ఇందిరమ్మ , ఇండ్లు, రాజీవ్ యువ వికాస, పథకం దరఖాస్తులు, ఈజీఎస్ పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రజలకు సక్రమంగా అందేలా అధికారులు సమీక్షంగా పనిచేయాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ వసంత, డీఈవో భోజన్న, ఎంపీడీవో జలంధర్, ఎంపీఓ రఘురామకృష్ణ, ఎంఈఓ విష్ణుమూర్తి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహం మెట్ల దిమ్మె పనులకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శంకుస్థాపన

**ప్రజాపక్షం/పాలకుర్తి :** మండల కేంద్రంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి మెట్లు, దిమ్మె నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి శంకుస్థాపన చేశారు. గురువారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఐలమ్మ విగ్రహం వద్ద నూతనంగా చేపట్టే అదనపు పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పోరాడిన గొప్ప మహిళ చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ విగ్రహం వద్ద అదనపు అభివృద్ధి పనులు సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు యాక సోమయ్య, భాస్కర్, రాఘవరావు, యాకాంతరావు, భాస్కర్, నాగయ్య, మదార్, నజీర్, వెంకన్న, రమేష్, యాకన్న, నాగన్న, ఎల్లయ్య, రమేష్, వెంకన్న, శ్వేత, సంపత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల శాతం పెంచాలి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల శాతం పెంచాలని, ఐటిసి టూల్స్ ఉపయోగిస్తూ విద్యార్థులకు ఉన్నతమైన విద్యను బోధించాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి అన్నారు. గత ఐదురోజుల కెపాసిటి బిల్డింగ్ ఆంగ్ల ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో డిఇఓ మాట్లాడుతూ ఆంగ్ల ఉపాధ్యాయులు అందరూ ఎంతో కృషి చేసి పదవ తరగతిలో మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానం వచ్చేలా కృషి చేసినందుకు ఉపాధ్యాయులను అభినందించారు. శిక్షణా కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ అంతకు మించి కృషిచేసి పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు డాక్టర్ అబ్దుల్ హై, రిసోర్స్‌పర్సన్స్ సత్యనారాయణ, ఆంథోని డిసౌసా, నవీన్‌కుమార్, శ్రీనివాస్, ఎల్టా జనరల్ సెక్రటరి బయగాని రామ్మోహన్, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో గ్రామీణ అంతర్గత పనులకు ప్రభుత్వం ప్రాధాన్యం

**ప్రజాపక్షం/నెక్కొండ :** తెలంగాణ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో గ్రామీణ అంతర్గత పనులకు ప్రాధాన్యత ఇస్తున్నదని టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. గురువారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నెక్కొండ తండా లో శంభునికుంట కట్ట మరమతు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామానికి అవసరం ఉన్న నీటి వనరులు, అంతర్గత రోడ్లు, తాగు, సాగు ,నీటి వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్న దాని అందులో భాగంగానే నేడు నెక్కొండ తండాలో శంభునికుంట కట్ట మరమతు చేస్తున్నదని ఆయన అన్నారు. కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, టెలిఫోన్ మాజీ డైరెక్టర్ కొల్లి వెంకటసుబ్బారెడ్డి, నెక్కొండ వ్యవసాయం మార్కెట్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, నేతలు చల్ల పాపిరెడ్డి, వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యుఐ ప్రెసిడెంట్ శ్రీకాంత్ నాయక్, అప్పలరావుపేట మాజీ ఎంపిటీసీ మచ్చ వీరన్న, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పిఎస్ హెచ్‌ఎం అసోసియేషన్ మండల నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/పాలకుర్తి :** మండల పీఎస్ హెచ్‌ఎంల అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షునిగా తండ మల్లయ్యను ఎన్నుకున్నారు. గురువారం మండల పరిధిలోని పీఎస్ హెచ్‌ఎంల సమావేశం నిర్వహించి విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను చర్చించిన అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల శాఖ ఎన్నికలను నిర్వహించారు.ఆ సంఘం గౌరవ అధ్యక్షునిగా ఇమ్మడి అశోక్, అధ్యక్షునిగా తండ మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా గిరిధర్, కోశాధికారిగా జ్యోతి శ్రీహరి, ఉపాధ్యక్షులుగా సరళ, కార్యదర్శిగా శైలజ, కమిటీ సభ్యులుగా శ్రీనివాస్, రాములు, సుధాకర్, రణదీర్ రెడ్డి, వెంకటేశ్వర రావు, అరుణ, వాణి, స్వామి, వనజరాణి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయకుంటే రహదారులు దిగ్బంధం

గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నేతలను
చీపుర్లతో నిలదీయండి
ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి,
ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:**రాష్ట్రంలో పాలన చేతకాక సీఎం రేవంత్ రెడ్డి చేతులెత్తేయగా, ప్రభుత్వ యంత్రాంగం అన్ని రంగాల్లో విఫలం చెందిందని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. గురువారం గజ్వేల్ పరిధి లోని ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిం చిన సందర్భంగా వారు మాట్లాడారు. కెసిఆర్ పుణ్యమా అని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో వేల క్వింటాళ్ల వరి ధాన్యం దిగుబడి రాగా, ఆ పంటను కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రోడ్ల వెంట ధాన్యం పుష్కలంగా కనిపిస్తుండగా, లారీలు, గన్ని బ్యాగులు, కూలీల కొరత పేరిట ప్రభుత్వం రైతులను ఆవేదనకు గురి చేస్తుందని ఆరోపించారు. రైతుల ఆగ్ర హానికి గురికాకముందే వడగండ్లు, అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు ఆత్మహత్యలను దృష్టిలో పెట్టు కొని కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టగా, జీర్ణించుకోలేని కాంగ్రెస్ ఆయనపై అవినీతి మచ్చ వేస్తూ నోటీసులు పంపించడం సిగ్గుచేటని నిలదీశారు. ఇచ్చిన హామీల అమలు, చేసిన తప్పులు సరిదిద్దుకోవా ల్సిన రేవంత్ రెడ్డి అవేమీ పట్టించుకోకుండా కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నట్లు తెలిపారు. అన్నదాతల సంక్షే మాన్ని దృష్టిలో పెట్టుకొని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం కేసీఆర్ చేసిన తప్పా? అని వారు ప్రశ్నించారు. రైతు లను తప్పుదోవ పట్టించడం కాకుండా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, లేనిప క్షంలో రైతులతో కలిసి రెండు రోజుల్లో ధాన్యం ట్రాక్ట ర్లతో రహదారులను దిగ్బంధం చేస్తామని హెచ్చరిం చారు. అలాగే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో ఆ పార్టీ నేతలను ప్రజలు చీపు ర్లతో నిలదీయాలని కోరారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలను సీఎం రేవంత్ రెడ్డి నిలిపివేయగా, పంట రుణమాఫీని పూర్తిస్థాయిలో వర్తింపజేయని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొన సాగే నైతిక హక్కు లేదని వివరించారు. ఈ కార్యక్ర మంలో గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, మాజీ కౌన్సిలర్లు, నాయకులు నర్సింగరావు, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు ప్రభుత్వం బాసటగా నిలవాలి..

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం పని చేయాలని,కార్మికులకు 5వేల పెన్షన్, 10లక్షల ప్రమాద బీమా అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి కార్మికునికి పథకం వర్తింప చేయాలని,ఇప్పటికే పలుసార్లు రాష్ట్ర ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లామని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలైనా చెస్ బోర్డుకు కమిషనర్‌ను నియమించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రమాదవశాత్తు గాయపడి అం గవైకల్యం చెందిన కార్మికులకు వెంటనే పథ కాలను అమలుచేసి ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తొట్ల పరుషరాములు,గంగాపురం రాజు,పొన్నా నర్సింలు,జంగిడి శ్రీనివాస్,వ ర్కులు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల పుస్తకావిష్కరణ

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**అఖిలభారత చిర ంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ ర వణం స్వామి నాయుడు ఆదేశాల మేరకు, రా మ్ చరణ్ యువశక్తి వరంగల్ ఉమ్మడి జిల్లా అ ధ్యక్షులు శ్రీ బొక్క నిరంజన్ ఆధ్వర్యంలో వర్ధ న్నపేట నియోజకవర్గం మూడవ డివిజన్ పైడి పల్లి డివిజన్ కార్పొరేటర్ శిభారాణి అనిల్ ము ఖ్య అతిథులుగా విచ్చేసి మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల పుస్తకావిష్కరణ చేసినా రు.కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్పొరేటర్ నేను కూడా చిరంజీవి అభిమానిని ఆయన చేసే సే వా సామాజిక కార్యక్రమాలు ఇంకా ముందు అభిమానులతో చేయాలని మాట్లాడారు. మె గాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల పుస్త కావిష్కరణకు సహకరించినందుకు యువశక్తి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొక్క నిరం జన్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి, చిరంజీ వి యువత జిల్లా కార్యదర్శి , హనుమకొండ జిల్లా అధ్యక్షులు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలి

శిక్షణా తరగతులను సందర్శించిన
జిల్లా విద్యాధికారి రాధా కిషన్




**ప్రజాపక్షం/నిజాంపేట్** :నిజాంపేట మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడవరోజు ప్రైమరీ ఉపాధ్యాయుల శిక్షణ తర గతులు కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధకిషన్ హాజరై శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే కృత నిత్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నామని. విద్యా ర్థుల్లో కనీస సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా కృషి చేయాలన్నారు. ఉన్నత ప్రాథమిక పాఠశాల స్థాయి ఉపాధ్యాయులు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొంటున్నా రని, వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహ దపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా ధికారి యాదగిరి, ప్రైమరీ ఉపాధ్యాయులు మోహన్, వెంకటేష్, శ్రీకాంత్, మహేశ్వర్, పరశురాములు రాజు, ప్రవీణ్, స్వప్న, రాజశేఖర్, సాగరిక, సిఆర్పి రాజు,తది తరులు పాల్గొన్నారు.

## టెస్ట్ కన్విక్షన్ కేసుల ఛేదనలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు



రవీందర్ రెడ్డికి డిజిపి ఇన్‌స్పెక్టర్
ప్రశంసా పత్రం

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:**టెస్ట్ కన్విక్షన్ అత్యు త్తమ కేసుల ఛేదనలో రాష్ట్ర స్థాయిలో సంగారెడ్డి జిల్లాకు గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా తెలం గాణ రాష్ట్ర డిజిపి జితేందర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి ,శివలింగంలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి తక్కువ సమయంలో కేసును ఛేదించి నిందితునికి మరణ శిక్ష విధించడంలో బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి ,హెడ్ కానిస్టేబుల్ రఫీక్, సీతానాయక్, లు ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో టెస్ట్ కన్విక్షన్ గా అవార్డు అందుకోవడం జరి గిందని ,కేవలం వారం రోజు వ్యవధిలోనే సుమారు 3 కోట్ల విలువ గల ఆస్తి సంబందిత నేరాన్ని ఛేధించి అత్యుత్తమ కేసుల ఛేదనలో జహీరాబాద్ ఇన్స్పెక్టర్ శివ లింగం రాష్ట్ర స్థాయిలో జిల్లా గుర్తింపు పొందడం జరి గిందని ఈ సందర్భంగా ఈ రోజు డీజిపి కార్యాలయం నందు పోలీసు ఉన్నతాధికారుల నుండి ప్రశంసా పత్రా లను అందుకోవడం జరిగిందన్నారు. సంగారెడ్డి జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో అధికారుల కృషిని జిల్లా ఎస్పీ అభినందిస్తూ సంతోషం, వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాదించాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

## ప్రజల దృష్టి మళ్లించేందుకే నోటీసులు

స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:**ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసీఆ ర్‌కు , హరీష్‌రావు నోటీసులు ఇస్తున్నారని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో బీడు భూములకు జీవం పోసిన కేసీఆర్ ను, హరీష్‌రావు ను విచారణ పేరుతో వేధిం చడం కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయాలకు నిదర్శనమన్నారు. కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శంగానిఇపినందుకు కేసీఆర్ ,హరీష్‌రావు నోటీసులు ఇస్తున్నరంటూ మండిపడ్డారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే కమీషన్లు , నోటీసుల పేర్లతో కుట్రలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ఇలాంటి చిల్లర ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా దృష్టి పెట్టాలని సూచించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ,మాజీ మంత్రి హరీష్‌రావు కాంగ్రెస్ కమీషన్ నోటీసులు ఇవ్వడాన్ని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు.

## అపరిశుభ్ర మురికి కాలువలను పట్టించుకోని అధికారులు



**ప్రజాపక్షం/రేగోడు:**రేగోడు మండల కేంద్రంలోని పోచమ్మ గల్లి ఎనిమిదో వార్డులోని మురికి కాలు వలు పరిశుభ్రంగా చేయకపోవ డంతోని దోమలు ఎక్కువగా ఉంటున్నాయని దాని వల్ల అనారో గ్యాలు కు గురవుతున్నామని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుందని కాలనీ వాసులు పరిశుభ్రంగా చేసు కుంటున్నారు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి మురికి కాలువలు పరిశుభ్రంగా చేయాలని కాలనీవాసులు గ్రామస్తులు కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పరిశీలన



**ప్రజాపక్షం/రేగోడు:**రేగోడు రేగోడు మండలంలో గుకువారం కొత్వాన్ పల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తాసిల్దార్ దత్తు రెడ్డి పరిశీలించారు అనంతరం రైతులతో మాట్లాడుతూ వర్షాలు ఉన్నందున ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు కొనుగోలు ముమ్మరంగా చేయిస్తామని ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది లక్ష్మణ్ ఐకెపి సిబ్బంది తదితరులు ఉన్నారు

## భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘ సంస్కర్త

సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** దళిత వైతాళికుడు,.సంఘ సంస్కర్త ఆది ఆంధ్రసభ స్థాపకుడు మ్యాదరి భాగ్యరెడ్డి అని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో షెడ్యుల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాదరి భాగ్యరెడ్డి వర్మ 137 జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, అబ్దుల్ హమీద్‌లతో కలసి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ దళిత వైతాళికుడిగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంస్కర్త అన్నారు. ఆది ఆంధ్ర సభ స్థాపకుడు 19061933 వరకు మధ్య హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలను స్థాపించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా షెడ్యుల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారి కవిత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యంత్రాంగం కృషితో సజావుగా ధాన్యం కొనుగోలు

మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు

ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ ఘనత కాంగ్రెస్‌కే దక్కింది

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



**ప్రజాపక్షం/గజ్వేల్:** జిల్లా యంత్రాంగం ప్రత్యేక కృషితో ధాన్యం కొనుగోలు సజావుగా సాగుతూ మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తుండగా, పనికి మాలిన బిఆర్ఎస్ నేతలు రైతులను రెచ్చగొడుతున్నట్లు గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు పంపిస్తుండగా, జీర్ణించుకోలేని కొందరు నేతలు గతాన్ని మరిచి దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు విమర్శించారు. గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ప్రజాధనాన్ని గత 18 నెలలుగా వేతనం, ఇతర అలవెన్సులు పొందుతూ ఇక్కడి ప్రజలను పట్టించుకోవ డంలేదని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేత హోదా కలిగిన ఆయనను బయటకు తేలేని ఈ దద్దమ్మ నేతలకు కాంగ్రెస్ సర్కార్, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదని నిలదీశారు. వరి వేస్తే ఉరే అన్న ఇప్పటి ఎమ్మెల్సీ, అప్పటి కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని ముందు నిలదీసి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు రావాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో రైతులు సంతోషంగా ఉండడాన్ని జీర్ణించుకోలేని గజ్వేల్ బిఆర్ఎస్ నేతలు తమ ఉనికి కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుండగా, కాళేశ్వరం అవినీతితో కేసీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమని తెలిపారు. గత పదేండ్ల కాలంలో కేసీఆర్ రూ లక్ష రుణమాఫీ కూడా చేయకపోగా, కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రూ రెండు లక్షలు పంట రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించి రూ.లక్షల కోట్లు దోచుకున్న కెసిఆర్ కుటుంబానికి ఇక్కడి బిఆర్ఎస్ నేతలు కొమ్ము కాస్తున్నట్లు చెప్పారు. గజ్వేల్ లోని అర్హులైన పేదలకు ఇండ్లు ఇవ్వలేని ఈ పనికిమాలిన నేతలు ఏ ముఖం పెట్టుకొని తిరుగుతున్నారని ప్రశ్నించారు. అయితే గజ్వేల్ అభివృద్ధి, ముంపు బాధితులు, నిర్వాసితుల పేరిట జరిగిన వందల కోట్ల అవినీతిపై త్వరలోనే ఫిర్యాదు చేసి దర్యాప్తు జరిపిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు సుఖేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రాములు గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, అజ్గర్, రమేష్ గౌడ్, బాబురావు, బలరాం, శేఖర్, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి స్వాగత ఏర్పాట్లు పూర్తి

వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** ముఖ్యమంత్రి ఏర్పాట్లు పూర్తయినట్లు, ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలుకుదామని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ పిలుపు నిచ్చారు. జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ,శాసన సభ్యులు సంజీవరెడ్డి తో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. హెలిపాడ్‌ను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించే బసవేశ్వర విగ్రహం ,నిమ్జ్ రోడ్ కేంద్రీయ విద్యాలయ భవనం సభ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ హెలిప్యాడ్ పనులు, ప్రజావేదిక ,సభ వేదిక ,విఐపి గ్యాలరీ మీడియా గ్యాలరీ వాహనాల పార్కింగ్ పనులు రూట్ల వారీగా ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రణాళిక వివరాలు గ్రీనర్, స్టేజి ఏర్పాట్లు స్టేజి అలంకరణ, పరిశుభ్రత ,మిషన్ భగీరథ త్రాగునీరు. టా యిలెట్స్ అన్ని పనులు పూర్తి అయ్యాయన్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కా ర్యక్రమంలో మంత్రి వెంట ఎస్పీ , అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,ఔ మాధురి, ఆర్డీ ఓలు ,జిల్లా అధికారులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నా రు.

## విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలి

డిఇఒ.శ్రీనివాస్‌రెడ్డి

**ప్రజాపక్షం/కొండపాక:** బోధనలో ఆధునిక సాంకేతికను అందిపుచ్చుకొని విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఇ. శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని గురువారం సాయంత్రం సందర్శించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి నాణ్యమైన విద్యను అందించి బోలోపేతం చేయడం కోసం పలు కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు.అలాగే సమాజంలో అందరూ చదువుకునే విధంగా ఉల్లాస్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు.చదవడం అందరి బాధ్యతగా గుర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బచ్చలి సత్తయ్య, డిఆర్పి శ్రీనివాస్ రెడ్డి, రిసోర్స్ పర్సన్‌లు సత్య కృష్ణ, అశోక్ రాంప్రసాద్, శ్రీనివాస్ పలు పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

**ప్రజాపక్షం / హుస్నాబాద్:** హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న ఏకైక ప్రాజెక్టు గౌరవెల్లిని ఎప్పుడు పూర్తి చేస్తారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 90 శాతం పూర్తి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెల్లు కావస్తున్న పని పూర్తి చేయుటకు ఏమీ అడ్డంకులు వస్తున్నయని బిఆర్ ఎస్ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడును నిలదీశారు. గురువారం ఆయన హుస్నాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ మెట్టప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేస్తే ఈ ప్రాంత ప్రజల కష్టలు తీరుతాయని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి వైస్ రాజాశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారని అన్నారు. భూనిర్వాసితులకు వెంటనే పరిహారం చెల్లించి కాలువల పనుల పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మంత్రిగా హుస్నాబాద్ ఎమ్మెల్యేగా ఈ ప్రాంత ప్రజలపై ప్రేమ ఉంటే వెంటనే భూ నిర్వశితులకు పెండిగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించి పనులు పూర్తి చేసి ప్రజలకు సాగు నీరు అందించి మాట నిలుపుకోవాలని కొరారు.

## ఉపాధ్యాయులకు పోక్సో చట్టంపై అవగాహన

న్యాయవాది పోలీస్ శాఖ లీగల్ అడ్వైజర్ శ్వేత




**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** ఉపాధ్యాయులు ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని న్యాయవాది పోలీస్ శాఖ లీగల్ అడ్వైజర్ శ్వేత తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న మూడ వరోజు శిక్షణ శిబిరంకు ప్రముఖ న్యాయవాది పోలీస్ శాఖ లీగల్ అడ్వైజర్ శ్వేత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఉపాధ్యాయులందరూ ఫోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తద్వారా విద్యార్థులను అవగాహన చేయాలన్నారు. ఫోక్సో చట్టం అనేది లైంగిక నేరాల నుంచి 18 సంవత్సరాల లోపు చిన్నారులకు రక్షణ కల్పించే చట్టమని ప్రపంచంలో అత్యధిక పిల్లల జనాభా కలిగిన దేశంలో చిన్నారుల రక్షణకు సంబంధించి ఈ చట్టాన్ని రూపొందించడం జరిగిందని స్పష్టం చేశారు.పిల్లల జీవించే హక్కును కాలరాసేవారికి ఈ చట్టం ద్వారా కఠినంగా శిక్షిస్తారని కనీసం మూడు సంవత్సరాల నుండి గరిష్టంగా యావజీవకారాగార శిక్ష విధిస్తారని మరణశిక్ష కూడా అమలు చేస్తారని అన్నారు. దీనితోపాటు జరిమానా విధిస్తారన్నారని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా లింగ సమానత్వమును ప్రోత్సహించడం ద్వారా ప్రజల ఆలోచన విధానంలో మార్పు వస్తుందని లింగ సమానత్వంపై విద్యార్థులకు అవగాహన చేయాలన్నారు. ఒకరినొకరు గౌరవించుకునే పద్ధతిని ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఆడ మగ తేడా లేకుండా అన్ని పనులలో అందరు విద్యార్థులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు కోఆర్డినేటర్ రేఖ, రిసోర్స్ పర్సన్ లు మహేందర్, రాజ్ కుమార్, వెంకటరమణ లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజాపాలనలో రైతు సంక్షేమానికి పెద్ద పీట

ఏఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** కాంగ్రెస్ ప్రజాపాలనలో రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్లు గజ్వేల్ ఎఎంసి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని అలిరాజిపేట రైతు వేదికలో రాయితీపై ప్రభుత్వం సరఫరాజేస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా వ్యవసాయ పరికరాలపై సబ్సీడిని ఎత్తి వేసి వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వ్యవసాయానికి సంబంధించిన పరికరాలను సబ్సీడిపై అందించడంతో పాటు ఏక కాలంలో రైతు ఋణమాఫీ చేసినట్లు తెలిపారు.ఇప్పటికే నాలుగు ఎకరాల వరకు రైతు పెట్టుబడి సాయం అందించగా, ఈ నేల చివరి వరకు పది ఎకరాల వరకు రైతు బరోసా అంధించేందుకు ప్రభుత్వం ఆర్థిక శాఖకు నివేదికలు అందజేసినట్లు పేర్కొన్నారు. కాగా జగదేవ్‌పూర్ మండలానికి 150 క్వింటాళ్ల జీలుగ, 30 క్వింటాళ్ల జనుము విత్తనాలు వచ్చినట్లు తెలిపారు. 50 శాతం రాయితీపై రైతులకు అందజేయనున్నట్లు చెప్పారు. అంతకు ముందు తోర్నాల ఏరువాక కేంద్రం శాస్త వేత్తలు పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం వాస్తవేత్తలు డా. టి.శ్రీజయ, పల్లవి, వ్యవసాయాధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా 1100 మంది పోలీసులతో బందోబస్తు

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సంగారెడ్డి జిల్లా సందర్శంగా సుమారు 1100 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు హెలిప్యాడ్ ,బసవేశ్వర చౌక్, కేవి పాఠశాల ,సభాస్థలాలను ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. నేడు 23న తెలంగాణ రాష్ట్ర అనుముల రేవంత్‌రెడ్డి సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గంలో పర్యటించి జహీరాబాద్ పట్టణంలో బసవేశ్వర చౌక్ ,మాచునూర్ కేవి పాఠశాల ప్రారంభోత్సవాలతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 1100 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వివరించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్, బసవేశ్వర చౌక్, కే.వి పాఠశాల సభాస్థలాలను ఎస్పీ ప్రత్యేకంగా సందర్శించి బందోబస్తు ఏర్పాట్లు గురించి అధికారులను పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ జిల్లాల నుండి బందోబస్తు కు వచ్చిన అధికారులు సిబ్బందికి బ్రీపింగ్ ఇస్తూ తమకు కేటాయించిన డ్యూటీ ప్రదేశానికి నిర్ణీత సమయంలో చేరుకొని విఐపి వెళ్లే మార్గంలో ఏలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఏవైన అవాంచనీయ సంఘటనలు జరగడానికి అవకాశం ఉన్న సంబంధిత సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. తిరిగి విఐపి వెళ్లిపోయే వరకు డ్యూటీ ప్రదేశాన్ని విడిచి వెళ్లరాదని ,విధి నిర్వాహణలో ఏలాంటి అలసత్వం ప్రదర్శించిన శాఖ పరమైన చర్యలుంటాయని అన్నారు. మీటింగ్ కు వచ్చే ప్రజలు ,ప్రజాప్రతినిధులు తమకు కేటాయించిన పార్కింగ్ స్థలాలలో మాత్రమే వాహనాలు నిలపాలని ,బందోబస్తులో ఉన్న పోలీసు సిబ్బందికి సహకరించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవరావు, డీటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్, రావు, జిల్లా డిఎస్పీ సైదా నాయక్, సత్తయ్య, గౌడ్ ప్రభాకర్, వెంకట్ రెడ్డి, నరేందర్ జహీరాబాద్ ఇన్స్పెక్టర్స్ శివలింగం, హనుమంతు ఎస్సై ఇన్స్పెక్టర్ విజయ్‌కృష్ణ, సబ్ డివిజన్ పోలీసు అధికారులు ఇతర శాఖలకు చెందిన అధికారులు తదితరులున్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/నిజాంపేట్;**నిజాంపేట మండల కేంద్రంలో గురువారం రెండవ హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలోని పెరుమాండ్ల హనుమాన్ ఆలయంలో జీడి చిన్న అంజాగౌడ్ దంపతుల ఆధ్వర్యంలోస్వామివారికి చందనాభిషేక కార్యక్రమాలతో పాటు దూపా దీప నైవేద్యాలు సమర్పించారు. గ్రామ ప్రజలందరిపై ఆ ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని మండల ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోబజార్ ప్రశాంత్ గౌడ్, జీడి అజయ్ గౌడ్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, నాయిని లక్ష్మణ్, జీడి చంద్రకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



**నర్సాపూర్:**నర్సాపూర్ పట్టణంలోని హనుమాన్ మందిరంలో గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ ఆలయంలో దూపా దీప నైవేద్యాలు సమర్పించారు. అదే విధంగా చిన్న చింతకుంట జలాన్ని హనుమాన్ మందిరంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వోల్దాస్ మల్లేష్ గౌడ్ పాల్గొని శోభయాత్రలో పల్లకి ఊరేగింపు ఈ కార్యక్రమంలో అర్చకులు హరి , హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.



**కొల్చారం:**హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రమైన కొల్చారం లో శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి శిష్యుడు జులకంటి సంగమేశ్వర్. సంధ్య దంపతుల చేత బస్టాండ్ వద్దగల ఆంజనేయ స్వామికి సింధూర లేపనం కోలాచాల కృష్ణ శర్మ వేదమంత్రముల మధ్య నిర్వహించారు. అలాగే గ్రామ పురోహితులు కోలాచాల శ్రీనివాస్ శర్మ పాత ఇంటివద్ద గల హనుమాన్ ఆలయం లో తిమ్మన్నగారి సాకేత్ కుటుంబ సభ్యులచేత సింధూర లేపనం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా సంఘమేశ్వర్ మాట్లాడుతూ, దశ మహావిద్యలతో సమానమైన శక్తి కలవాడు ఆంజనేయుడు హనుమంతుడు తంత్రదేవతలందరిలోకి అధికుడు, ఆంజనేయునికి అష్టసిద్ధులు ఉన్న కారణంగా ఆయనను ఉపాసించిన వారికి మానవాతీత శక్తులు లభిస్తాయన్నారు. తదుపరి తీర్థం, ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



**సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయాలలో హనుమాన్ జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా సిద్దిపేటలోని రాగిచెట్టు హనుమాన్,గణేశ్‌నగర్‌లోని ప్రసన్నాంజనేయ ఆలయం,రంగధాంపల్లి ఆంజనేయ స్వామి ఆలయం,రాజేంద్రనగర్‌లోని శ్రీ మహా ఆంజనేయస్వామి ఆలయాలలో హనుమాన్ జయంతి సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. హనుమాన్ మాలధారణ స్వాములు విరుముడి కట్టుకొని,రామరామ స్మరణతో భక్తిశ్రద్ధలతో ఆలయాలకు వెళ్లి పూజలు చేసి మాల విరమణ చేశారు.

**హుస్నాబాద్:** హన్‌మాన్ జయంతి సందర్భంగా గురువారం హుస్నాబాద్‌లో పట్టణంలోని హన్‌మాన్ దేవాల



యాలు రామనామస్మరణతో మార్మోగాయాయి.పట్టణంలోని శివాజీ నగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ దాసఅంజనేయ మరియు ఎల్లమ్మ బజారులోని వీరంజనేయాస్వామి దేవాలయాల్లో ఉదయం నుంచి భక్తుల రద్దీతో దేవాలయాలు కిట కిటలాడాయి. అలయ పూజారులు రామక పవన్‌కుమార్‌శర్మ, పురుషోత్తంశర్మ, మరియు మోహన్‌శర్మలు ఉదయం హన్‌మాన్ జయంతి అభిశేకం, పంచామృతం, మరియు తమలపాకు అభిశేకం, గణేశ్, హోమం, చందానభిశేక ం, కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభకర్‌గౌడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు హన్‌మంతుని అశీస్సులతో చల్లగా ఉండలని లోకళ్యాణం కోసం హనుమంతుని అనుగ్రహం ఎప్పటికి ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి,సహకార సంఘం చైర్మెన్ బొల్లిశెట్టి శివయ్య, కమీషనర్ మల్లికార్జన్, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత వెంకన్న , వీరంజనేయ దేవాలయం చైర్మెన్ మాజీ ఫ్లోర్‌లిడర్ ,మాజీ కౌన్సిలర్లు పాల్గోన్నారు.



**పాలకుర్తి :** హనుమాన్ మండల కేంద్రంలో గల చారిత్రక, పురాత ఆలయమైన శ్రీపాటిమీది ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు దేవాలయాన్ని పూలతో సుందరంగా అలంకరించారు. ఆలయ అర్చకులు గంగు రఘుశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకము, సింధూర లేపనం, సహస్రనామార్చన, మన్యుసూక్త హోమం నిర్వహించారు. హనుమాన్ దీక్షాదారులు ఇరుముడి కట్టుకుని కొండగట్టుకు పయనమయ్యారు.ఈకార్యక్రమంలోహనుమాన్ స్వాములు , భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ మోహన్‌బాబు, సూపరిండెంట్ వెంకటయ్య, ఆలయ అర్చకులు , సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



**నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పలు గ్రామాలలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని భక్తులు యజ్ఞలు, హోమాలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. మండల కేందగ్రంలోని హనుమాన్ లయంలో చైర్మన్ వెంకటేశ్వర్లు పాలకవర్గ సభ్యులు అర్చకులు బూరుగుపల్లి భవిశాస్త్ర ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పనికర లో హనుమాన్ దీక్ష పరులు ఆంజనేయ స్వామికి పాలు పెరుగు తేనె పంచదార ఆవు నెయ్యి లతో స్వామివారికి అభిషేకం నిర్వహించి చందనము వేసి తమలపాకులతో దండలు వేసి ప్రత్యేక పూజలు చేసి ఇరుముడి ధరించి స్వామివారికి మొక్కులు తీర్చడం కోసం కొండగట్టు, గీసుకొండ, నర్సంపేట, విజయవాడ, పొన్నూరు, భద్రాచలం, పుణ్యక్షేత్రాలకు బయలుదేరి వెళ్లారు. సోషల్ మీడియాలో సైతం అన్ని రాజకీయ పక్షాలు హనుమాన్ జయంతి పురస్కరించుకొని అన్ని వర్గాల ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ బడులు బాగు చేయకపోతే పేదలకు విద్య దూరమయ్యే ప్రమాదం

### రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారు ఆర్.వెంకట్ రెడ్డి



**ప్రజాపక్షం/నిజాంపేట్:**ప్రభుత్వ బడులను బాగుచేయకపొతె పేదలు, దళిత బహుజనులకు విద్య దూరమయ్యే ప్రమాదం పొంచి వున్నదని రాష్ట్ర విద్యా కమిషన్ సలహదారులు,యంవిఎఫ్ జాతీయ కార్యదర్శి ఆర్.వెంకట్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దళిత బహుజన ప్రంట్ (డిబిఎఫ్) ఆధ్వర్యంలో నిజాంపేట మండల కేంద్రంలో గురువారం భారత రాజ్యాంగం హక్కులు, చట్టాలు, సామాజిక,ఆర్థిక రాజకీయ పరిస్థితులు నాయకత్వ లక్షణాల పై శిక్షణ శిబిరం నిర్వహించారు. విద్యా హక్కులు అమలు పరిస్థితి సవాళ్ళు పరిష్కారాలు అనే అంశం పై రాష్ట్ర విద్యా కమిషన్ సలహాదారులు ఆర్.వెంకట్ రెడ్డి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవంటున్న ప్రభుత్వానికి మా భర్తలు తాగె మద్యం ద్వారా వచ్చె ఆదాయం తో ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయాలని మహిళలు సూచిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలి. ప్రభుత్వానికి విద్యా కమిషన్ ద్వారా సూచించామని తెలిపారు. ప్రవేట్ పాఠశాలకుదీటుగా ప్రతి మండలం నాలుగు ఆధునిక పాఠశాలలను నిర్మించాలని, ప్రభుత్వ బడులకు వెళ్ళే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రవేట్ పాఠశాల ఫిజుల దొపిడిని ఆరికట్టాలని కొరమని చెప్పారు.ప్రభుత్వ విద్య పరిరక్షణకు ప్రభుత్వం చట్టబద్ధ బాధ్యత చెపట్టాలన్నారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చెయాలని, ప్రవేట్ పాఠశాలలో 25 శాతం రిజర్వేషన్ లను కల్పించాలన్నారు. రాజకీయ నాయకుల,డబ్బులు వున్న వారి ధనవంతుల,పేదల పిల్లలకు సమాన విద్య ను అందించాలన్నారు. ప్రభుత్వ, ప్రవెట్ పాఠశాలలో చదువుతున్న 50 శాతం పిల్లలకు బడికి పొయిన చదువు రావడం లేదన్నారు 1960 సంవత్సరం నాటికి అందరికి విద్యను అందించాలి డాక్టర్ అంబేద్కర్ చెప్పాడని గుర్తు చేశారు. ప్రభుత్వ విద్య రక్షణకు విద్య యుద్ధం ఉద్యమం చేపట్టాలన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ నాయకత్వ లక్షణాల పై మాట్లాడుతూ బుద్దుడు పూలే అంబేద్కర్ సిద్దాంతం వెలుగులు నాయకులు త్యాగన్ని అలవర్చుకొవాలన్నారు. నాయకులకు వినె లక్షణం వుండాలన్నారు. ఓర్పు, సహనం, నిస్వార్థాలను అలవర్చుకొవాలన్నారు. ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా వుండాలన్నారు. మానవత్వాన్ని పెంపొందించుకొని సమాజ మార్పు కొసం అంకిత భావంతో పని చెసె చిత్తశుద్ధి కలిగిన నాయకులుగా ఎదగలన్నారు. సమాచార హక్కు చట్టం పై డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ఆయుధం లాంటిదన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకొవాలన్నారు.ఉపాధి,భూమి,విద్య తదితర పథకాల అమలు పై సమాచారాన్ని తెలుసుకొవచ్చాన్నారు. ఈ శిక్షణ శిబిరాన్ని డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్ సమన్వయం చేయగా, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల కర్ణాకర్, సిద్దిపేట జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, కామారెడ్డి జిల్లా నాయకులు ప్రభాకర్, బి.ప్రభాకర్, మహిళ కార్యకర్త, నిజాంపేట మండల డిబిఎఫ్ అధ్యక్షులు బ్యాగరి చంద్రం, బ్యాగరి రాజు, నాయకులు యాదుల్, నర్సింలు, రామస్వామి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణ శిబిరంలో ఆటలు, పాటలు గ్రూపుల వారిగా పలు అంశాల పై చర్చించారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన

**ప్రజాపక్షం/బెజ్జంకి:**సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఏఎస్ఐ శంకర్రావు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద పోలీస్‌ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వాట్సప్,ఇంస్టాగ్రామ్‌లల్లో ఏదైనా డబ్బులను ఆశ చూపే ఆప్‌లను ఓపెన్ చేయకూడదని అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మొబైల్‌కు వచ్చిన ఓటిపిలను అడిగితే జాగ్రత్త వహించాలని సూచించారు.అంతకు ముందు మండలంలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణాలను ఏవో సంతోష్‌తో కలిసి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠకు తిరుపతిరెడ్డికి ఆహ్వానం

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలో బచ్చు రాజుపల్లి గ్రామంలో ఈ నెల 30న జగదాంబ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని బుధవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ,బాల్య నాయక్,గన్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు మనసు పెడితే అద్భుతాలు సృష్టించగలరు

## డైట్ విశ్రాంత అధ్యాపకులు సోమయ్య



**ప్రజాపక్షం / హన్మకొండ :** ప్రభుత్వ ఉపాధ్యాయులు మనసు పెడితే అద్భుతాలు సృష్టించగలరని, ప్రభుత్వ పాఠశాలల్ని అద్భుతంగా తీర్చి దిద్దగలరని ప్రభుత్వ డైట్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు సోమయ్య అన్నారు. గురువారం హనుమకొండ మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించి వారిలో స్ఫూర్తి నింపారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ హనుమకొండ మండలంలో అనేక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు అధికంగా ఉందని, ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. ప్రతీ ప్రధానోపాధ్యాయుడు, నిబద్ధతతో పని చేసి ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని పెంచాలని సూచించారు. విద్యార్థుల మనసుల్లో చెరగని ముద్ర వేసి వారి భవిష్యత్ ను మార్చగలిగేది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులే అని, వారి మీదే విద్యా వ్యవస్థ విజయం ఆధారపడి ఉందని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని పాఠశాలలో అమలు చేసి భోధన అభ్యసన ప్రక్రియను మరింత ప్రభావ వంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్, మండల విద్యా శాఖ అధికారి నెహ్రూ,రిసోర్స్‌పర్సన్‌లు,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం చలివేంద్రాలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చలివేంద్రాలను ఏర్పాటు చేసారు.ఇందులో భాగంగా మండల కేంద్రంలో కాంగ్రేస్ నాయకులు కోట రాజబాబు,చల్ల తిరుపతి రెడ్డి,ఎరవెల్లి విలాస్ రావు,కట్కం అశోక్ ఆధ్వర్యంలో,మండలంలోని కుదురుపల్లి ప్రధాన రహదారి ప్రక్కన పిఏసిఎస్ చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచ్ కోట లక్ష్మి సమ్మయ్య ఆధ్వర్యంలో గురువారం శ్రీపాదరావు స్మారక చలివేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రేస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు చలివేంద్రాలను పెద్దపెల్లి జిల్లా గ్రందాలయ చైర్మెన్ అంతటి అన్నయ్య గౌడ్ ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సరస్వతీ పుష్కరాలకు వచ్చిపోయో భక్తుల సౌకర్యార్థం,భక్తులకు త్రాగు నీటిని అందించడానికి చలివేంద్రాలను ప్రారంభించామని కాళేశ్వరానికి వచ్చిపోయో భక్తులు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు వామన్ రావు,మోతె సాంబయ్య,సలీం,యూత్ కాంగ్రేస్ నాయకుడు నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు సిద్ధం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**రాబోవు విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు మండల విద్యా వనరుల కేంద్రంలో సిద్ధంగా ఉన్నాయని మండల వి ద్యాధికారి బాల్నె ప్రకాష్ బాబు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు.మండలంలోని అన్ని పాఠశాలలకు పంపిణీ చేయడానికి తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మీడియం పాఠశాలలకు సం బందించిన పాఠ్య పుస్తకాలు మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రానికి చేరుకుని పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.పాఠశాలలు పునఃప్రారంభం నాటికి పాఠశాలలకు చేరవేసి జూన్ 12 న విద్యార్థులకు పంపిణీ చేసేలా చర్యలు చేపడతామని తెలిపారు.

# రైతుల ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## తహసీల్దార్ శ్రీలత



**ప్రజాపక్షం/ముధోల్ :** రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అకాల వర్షంతో అధైర్యపడవద్దని ముధోల్ తహసీల్దార్ శ్రీలత రైతులకు హామీనిచ్చారు.ముధోల్ మండలంలోని చించాల,వెంకటపూర్,ఎడ్.బిడ్ గ్రామాలో వరి కొనుగోలు కేంద్రాలను గురువారం తహశీలించి పలు వివరాలను రైతులు,కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లుకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఆలస్యం చేయవద్దన్నారు.ఈ సందర్భంగా రైతులతో తహశీల్దార్ మాట్లాడి ఎలాంటి ఆందోళనకు గురి కావద్దన్నారు. ధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నారాయణరావు పటేల్, నిర్వాహకులు,రైతులు తదితరులు ఉన్నారు.

# ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ప్రసాద్



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండల ఆర్య వైశ్య సంఘం నూతన అధ్యక్షునిగా కంభంపాటి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు హన్మకొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తోట సురేష్ తెలిపారు. కమలాపూర్ కమ్యూనిటి హాల్ లో జరిగిన మండల ఆర్యవైశ్య మహాసభ సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ప్రసాద్ ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎన్నిక ప్రక్రియ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చకిలం రాజేశ్వర్ రావు, పబ్బతి నాగభూషణం, కొనిశెట్టి మునిందర్ పర్యవేక్షణలో జరిగినట్లు తెలిపారు. నూతన కమిటి ప్రధాన కార్యదర్శిగా వెనిశెట్టి పున్నం చందర్, ఉపాధ్యక్షులు చకిలం దయాకర్, అయిత మధుకర్, వెన్నెట్టి కాంతినాథ్, యాంసాని శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా దొడ్డ రమేష్, కొనిశెట్టి సురేష్, కల్లూరి వెంకటేశ్వర్లు తో పాటు పలువురిని కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు తోట సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ మోహన్ రావు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు వెన్నెట్టి రఘు, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు తాటిపల్లి రాజన్న, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు పడకంటి జ్యోతి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దొడ్డ దేవి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి దొడ్డ దేవి, జిల్లా మహిళా కోశాధికారి అయిత పద్మజతో పాటు నాయకులు నూక సంపత్ కుమార్, నూక స్వామి మూర్తి, అయిత వెంకటేశ్వర్లు, వెనిశెట్టి కిషోర్, దొంతుల నాగేశ్వర్ రావు, నూక వీరభద్రయ్య, నంగునూరు సాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ... తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులకు, మండల ఆర్యవైశ్య సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తన రెండేళ్ళ పదవి కాలంలో మండల ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల అభ్యున్నతికి తోడ్పడుతానని ప్రకటించారు.

# జిఎం సివిల్ కార్పొరేట్ సూర్యనారాయణకు ఘన సన్మానం

**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్ ఏర్పాటు చేసిన సమావేశంలో, ఈనెల 31న పదవీ విరమణ చేయబోతున్న జిఎం సివిల్ కార్పొరేట్ టి. సూర్యనారాయణను అధికారులు ఘనంగా సన్మానించి వారికి శాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారికి పదవీ విరమణ తప్పనిసరి అని అన్నారు. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. సింగరేణిలోని అన్ని ఏరియాలలోనూ టి. సూర్యనారాయణకు ఎంతో అనుభవం ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఇ అండ్ ఎం వెంకటరమణ, ఎస్కె గ్రూప్ ఏజెంట్ ఖాదర్, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, డిజిఎం ఐఇడి రాజన్న, సివిల్ ఎస్ఇరాము, సివిల్ ఎస్ఇ జయ ప్రకాష్, డిజిఎం ఎఫ్ అండ్ ఎ ఆర్ఎస్ఆర్కె ప్రసాద్, ఏరియాలోని అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాలను సందర్శించిన జిల్లా విధ్యాశాఖ అధికారి



**ప్రజాపక్షం/ఖానాపూర్/లక్ష్మణచందా :** లక్ష్మణ్ చందా,ఖానాపూర్ మండలాల ప్రాథమిక ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న మండల స్థాయి శిక్షణ కార్యక్రమాలను జిల్లా విద్యాధికారి పి.రామారావు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక తరగతులకు బోధించే ఉపాధ్యాయులు తమ బోధనను మెరుగుపరుచుకోవాలని,అందుకు వృత్యంత శిక్షణ ఉపయోగపడుతుందని తెలియజేశారు.విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, ఎంతో ఇష్టంగా నేర్చుకునేలా భోదించాలన్నారు. ఉపాధ్యాయులు ఈ ఐదు రోజుల శిక్షణకు ప్రతికోజు ఉదయం 9.30 కు హాజరై,అన్లైన్లో అటెండెన్స్ ఇచ్చి,ఫీడ్బ్యాక్‌ను నింపి,సాయంత్రం 5 గంటలు చెక్ అవుట్ కావాల్సిందిగా తెలిపారు.కచ్చితంగా అందరూ ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ, 100 శాతం హాజరు కావాలని, డి.ఆర్.పి లు చెప్పే విషయాలను చక్కగా అవగాహన చేసుకోవాలని సూచించారు.విద్యార్థుల్లో రావలసిన అభ్యసన ఫలితాలు,ఉపాధ్యాయుల యొక్క బోధన మెలకువలు,డిజిటల్ తరగతులు,కృత్రిమ మేధ మొదలగు సాంకేతిక అంశాలు వంటి అన్నీ అంశాలను ఉపాధ్యాయులు తెలుసుకొని,ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులలో రావలసిన ఫలితాలను, లక్ష్యాలను గుర్తించి సరైన విధంగా శిక్షణ పొందాలని సూచించారు. శిక్షణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ చందా,మండల విద్యాధికారి, అశోక్‌వర్మ, ఖానాపూర్ మండల విద్యాధికారి ప్రేమ్‌సాగర్, కోర్సు బాధ్యులు, డిఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు..

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి,ఆత్మ చైర్మన్ కొండ్రు రాంరెడ్డి అన్నారు.నిర్మల్ రూరల్ మండలం వెంగ్వాపేట్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయశాఖ అధికారులతో కలిసి గురువారం సందర్శించారు.రైతులతో మాట్లాడారు.తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.వెంటనే అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడారు.గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ధాన్యం తడిసిపోయిందని వెంటనే తూకం వేసి రైస్ మిల్లర్లకు తరలించాలని కోరారు.అవసరాన్ని బట్టి మరో కేంద్రాన్ని ఏర్పాటు చేసి వెనువెంటనే దాన్యం తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.ఇందులో ఏడీఏ విద్యాసాగర్,ఏవో వసంత్ రావు తదితరులున్నారు.

# విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి బోధించాలి

**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :** ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క సామర్థ్యాలను గుర్తించి, వారికి తగిన మార్గదర్శకత్వంతో బోధన చేయాలని అదనపు డైరెక్టర్ శ్రీనివాస చారి, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య ఉద్ఘాటించారు. గురువారం కాగజ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్‌లో జరిగిన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో పాల్గొన్న ఉపాధ్యాయులతో వారు చర్చించారు. బోధనా విధానాల్లో అభివృద్ధి చేయవలసిన అంశాలపై సూచనలు ఇచ్చారు. తరగతి గదులు ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇంటరాక్టివ్ ప్యానెల్స్‌ను, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధన వేదికలను వినియోగించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాములు, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్‌ను సకాలంలో అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు వివరించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగేలా చూడాలని సూచించారు. అంతేకాకుండా, మహిళా సమైక్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న విద్యార్థుల యూనిఫామ్ కుట్టు కేంద్రాన్ని అదనపు డైరెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు సిద్ధమైన యూనిఫాం లను స్వయం సహాయక గ్రూపు సభ్యులు ఎంఇఒలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పగించాలని ఆయన ఆదేశించారు. మిగిలిన యూనిఫామ్లను మే 25వ తేదీలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అవసరమైనప్పుడు విద్యార్థులకు యూనిఫాం లను అందించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు.

# మున్నూరు కాపు సర్టిఫికెట్ల జారీకి నూతన కమిటీ

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** మున్నూరు కాపు కులానికి సంబంధించిన సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలో గురువారం నుండి నూతన కమిటీ సేవలందించనుందని కాగజ్ నగర్ తహసిల్దార్ కిరణ్ కుమార్‌కు సంఘం ప్రతినిధులు తెలిపారు. గురువారం వారు తహసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, సంఘం లెటర్‌ప్యాడ్‌పై ముద్రించిన నూతన కమిటీ వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గానికి చెందిన మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని పెద్దల సమక్షంలో ఎన్నుకున్నట్లు వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన వారిలో తాలూకా అధ్యక్షుడిగా సుంకరి తిరుపతి, తాలూకా ప్రధాన కార్యదర్శిగా గోలెం వెంకటేశం, తాలూకా కోశాధికారులుగా దెబ్బటి జలపతి, అఖిలేష్‌తో పాటు ఇతర సభ్యులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ నూతన కమిటీని గుర్తించి, అవసరమైన సహకారం అందించవలసిందిగా తహసిల్దార్‌ను కోరారు.